# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

సోమవారం / 12.02.2024


## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

### వయో పరిమితి రెండేళ్లు పెంపు

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** నిరుద్యోగులకు రాష్ట్ర సర్కార్ మరో తీపికబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగుల గరిష్ఠ వయో పరిమితిని రెండేళ్లు పెంచుతూ జీవో జారీ చేసింది. ఇప్పటి వరకు 44 ఏళ్లుగా ఉన్న వయస్సు పరిమితి, 46 ఏళ్లకు పెంచింది. ఇందులో యూనిఫామ్ సర్వీసెస్‌కు మినహాయింపు ఇచ్చింది. మిగిలిన అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నట్లు తెలిపింది.




## కాంగ్రెస్ అవాస్తవాలని ఆధారాలతో సహా తిప్పి కొట్టిన మాజీ మంత్రి హరీశ్ రావు

* నల్లగొండ సభకు స్పందనగా మీరు ప్రాజెక్టులు అప్పజెప్పబోమని తీర్మానం చేయడం సంతోషం. మేము స్వాగతిస్తున్నాము.
* కాంగ్రెస్ కృష్ణా అంశంపై ఇచ్చిన దానిలో వాస్తవాలు కాదు అవి అవాస్తవాలు. అవాస్తవాల పుస్తకం అని బుక్ పేరు రయల్సింది.
* ప్రాజెక్టులు అప్పగించే విషయం నాటి ప్రభుత్వం ఒప్పుకున్నది అని అబద్ధాలు చెప్పింది. అవాస్తవాలు చెప్పింది.
* **అవాస్తవం1 :** అపెక్స్ కమిటీ మీటింగ్ లో కే అర్ ఎం బి అప్పించలేదు. ఎందుకంటే మ్యాటర్ సబ్ జుడిస్ అని ఉంది.
* **అవాస్తవం2 :** కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్ సవాలు చేయలేదు అన్నారు. దీనికి సాక్ష్యం రాహుల్ బొజ్జా గారు రాసిన ఆధారం చుడోచ్చు. 15.07.2021 గెజిట్ లో మాడిఫికేశన్ చేయాలని రాశారు.
* **అవాస్తవం3 :** 16 వ కె ఆర్ ఎం బి సమావేశంలో చెప్పింది ఏమిటి. ఆపరేషన్ ప్రోటోకాల్ కాకుండా ఒప్పుకోము అని స్పష్టం చేశారు.
* **అవాస్తవం4 :** రెండో అపెక్స్ కౌన్సిల్ లో నీటి వాట వ్యతిరేకించడం జరిగింది. ఈ విషయం పై 27 లెటర్స్ రాయడం జరిగింది.

# సాగునీటి జలాలపై అసెంబ్లీలో హాట్ డిబేట్





**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** అసెంబ్లీలో మాటల యుద్ధం మొదలైంది. రేవంత్ vs హరీష్ మాటలతో అసెంబ్లీలో రచ్చకు దారితీసింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు కృష్ణ నీళ్లే ప్రాణ ప్రదాయిని అన్నారు. కరీంనగర్ ప్రజలు తరిమేసారని అన్నారు. ఆ వ్యక్తిని పాలమూరు ప్రజలు ఆదరించి ఎంపీగా గెలిపించారని అన్నారు. అలాంటి మహానుభావుడు సభకు రాకుండా ఫార్మ్ హౌస్ లో ఉన్నాడని మండిపడ్డారు. వాస్తవాలు చెప్పాల్సిన అవసరం లేదా ఆయనకు? అంటూ సీఎం ప్రశ్నించారు. తీర్మానానికి మద్దతు చెప్పాల్సిన ప్రతిపక్ష నేత, సభకు రాకుండా ఫార్మ్ హౌస్ లో దాక్కున్నాడని మండిపడ్డారు. కొందరిది దొంగ బుద్ధి మార్చుకోవాలని సూచించారు. దొంగలకు సద్దులు మోయడం మానుకోవాలన్నారు. కేసీఆర్ కుర్చీ మొన్న ఖాళీగా ఉండేదని.. ఇప్పుడు ఆ సీట్లో పద్మారావు కూర్చోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ సీటు పద్మన్నకి ఇవ్వడం మంచిదన్నారు. పద్మన్న ఉద్యమ కారుడని తెలిపారు. ఇక మరోవైపు అసెంబ్లీలో హరీష్ రావు మాట్లాడుతూ.. రేవంత్ కూడా తెలంగాణ గురించి మాట్లాడితే.. దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు. రేవంత్ ను కొడంగల్ నుండి తరిమితే.. మల్కాజిగిరి వచ్చావా..? అంటూ సెటైర్ వేశారు. మేము ప్రెసెంటేషన్ ఇవ్వండి అని అడిగినా.. మాకు అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. మీరు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని.. ఇది మంచిది కాదని హరీష్ రావ్ మండిపడ్డారు. నల్గొండలో సభ పెట్టినం కాబట్టి.. వాళ్లు తప్పులను తెలుసుకున్నరని అన్నారు. కేసీఆర్ పై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని కోరారు. లేదంటే మేము మాట్లాడమని అన్నారు. ప్రభుత్వం, ప్రాజెక్టులు అప్పగించమని తీర్మానం చేయడం స్వాగతిస్తున్నామన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ పాయింట్స్

* తెలంగాణకు కృష్ణా నీళ్లు ప్రాణప్రదాయం
* మహబూబ్ నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ప్రజలు కృష్ణాపై ఆధారపడి జీవిస్తున్నారు.
* మహానుభావుడు ప్రతిపక్ష నాయకుడు సభకు రాకుండా తెలంగాణ సమాజాన్ని అవమానిస్తున్నారు.
* ప్రజలకు సందేశాన్ని ఇవ్వాల్సిన ఆయన సభకు రాకుండా ఫామ్ హౌస్ లో దాక్కున్నారు.
* కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేది లేదని, జలాల్లో 68శాతం వాటా తెలంగాణకు ఇవ్వాలని ప్రభుత్వం తీర్మానం చేసింది.
* ఈ తీర్మానానికి అనుకూలమో, వ్యతిరేకమో విపక్ష నేతలు స్పష్టత ఇవ్వండి.
* దొంగలకు సద్దులు మోసే వ్యవహారం మంచిది కాదు.
* ఇంత ముఖ్యమైన చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదు
* కేసీఆర్ ను సభలోకి రమ్మనండి..
* పదేళ్లలో జరిగిన పాపాలకు కారణం కేసీఆర్
* ఆయన సభలోకి వస్తే ఎంతసేపైనా చర్చకు సిద్ధం..
* వాళ్ల నాయకులు మాట్లాడే మాటలకు విలువ లేదు.
* చేపల పులుసుకు అలుసు ఇచ్చి.. కృష్ణా జలాలను ఎవరు తెగనమ్ముకున్నారో చర్చిద్దాం.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్





अशोक चव्हाण
माजी विधानसभा सदस्य,
भोकर मतदारसंघ, जि. नांदेड
माजी मुख्यमंत्री, महाराष्ट्र राज्य

प्रति,
मा.श्री.नाना पटोले
अध्यक्ष, महाराष्ट्र प्रदेश काँग्रेस कमिटी,
टिळक भवन, दादर, मुंबई.

महोदय,

मी दिनांक १२/०२/२०२४ मध्यान्हानंतर पासून माझ्या इंडियन नॅशनल काँग्रेस पक्षाच्या प्राथमिक सदस्यत्वाचा राजीनामा याव्दारे सादर करीत आहे.

धन्यवाद..

आपला विश्वासू,

( अशोकराव शंकरराव चव्हाण )

ठिकाण: — मुंबई
दिनांक :— १२/०२/२०२४

**తెలంగాణవీణ,జాతీయం :** లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత అశోక్ చవాన్ ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు లేఖను పంపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నానా పటోల్‌కు రాసిన లేఖలో అశోక్ చవాన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అశోక్ చవాన్ బీజేపీలో చేరే అవకాశం ఉందని ఊహాగానాలు జోరందుకున్నాయి. చవాన్‌కు రాజ్యసభ ఎంపీగా పార్లమెంట్‌లోకి పంపించనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలపై చవాన్ స్పందించారు. తన భవిష్యత్ కార్యాచరణపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. బీజేపీలో చేరే విషయంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. బీజేపీ పని విధానం తనకు తెలియదని అన్నారు.అశోక్ చవాన్‌తోపాటు మరో 12మంది ఎమ్మెల్యేలు కూడా బీజేపీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనిపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. అశోక్ చవాన్ రాజీనామా గురించి విన్నానని, ఏం జరుగుతుందో వేచి చూద్దామన్నారు. అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నేతలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. అయితే, తాను ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేతోనూ మాట్లాడలేదని అశోక్ చవాన్ స్పష్టం చేశారు.

## స్కిల్ కేసులో విచారణకు చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ - వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వడాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై విచారణ వాయిదా పడింది. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ జరగ్గా ధర్మాసనం రెండు వారాలకు వాయిదా వేసింది. చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేసింది. దీని తదుపరి విచారణను ఫిబ్రవరి 26వ తేదీకి వాయిదా వేశారు. విచారణలో భాగంగా న్యాయవాది హరీష్ సాల్వే కొన్ని ఇబ్బందుల వల్ల నేడు కోర్టుకు రాలేక పోయారని మరో న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వివరించారు. అందుకే ఈ కేసును మూడు వారాలపాటు వాయిదా వేయాలని కోరారు.

## సినీ దర్శకుల సంఘం ఎన్నికల్లో వీర శంకర్ ప్యానల్ ఘన విజయం..

- తెలుగు ఫిల్మ్ ఛాంబర్ లో జరిగిన దర్శకుల సంఘం ఎన్నికల్లో మొత్తం 1113 ఓట్లు పోలయ్యాయి..
- తెలుగు సినీ దర్శకుల సంఘం ప్రెసిడెంట్ గా డైరెక్టర్ వీర శంకర్ 232 ఓట్ల మెజారిటీ తో సముద్ర పై గెలుపు..
- వైస్ ప్రెసిడెంట్స్ గా వశిష్ఠ 576 ఓట్లు, సాయి రాజేష్ 355 ఓట్ల తోఎన్నిక..
- జనరల్ సెక్రటరీగా సుబ్బారెడ్డి (396) 2 ఓట్ల మెజారిటీతో మద్దినేని రమేష్ (394) పై గెలుపు..
- జాయింట్ సెక్రటరీలు గా వడ్డాణం రమేష్ 436, కస్తూరి శ్రీనివాస్ 374 ఓట్లతో ఎన్నిక..
- ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా ప్రియదర్శి 503, వంశీ కృష్ణ 323 ఓట్లతో ఎన్నిక..
- ట్రెజరర్ గా పి.వి. రామారావు ఎన్నిక..

## రాష్ట్రంలో హుక్కా కేంద్రాలపై నిషేధం



**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** సిగరెట్ కంటే హుక్కా పొగ మరింత హానికరమని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. బొగ్గు ఉపయోగించడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుందని చెప్పారు. దీన్ని సేవించే వారి వల్ల చుట్టుపక్కల వారికి కూడా ప్రమాదమని పేర్కొన్నారు. అందుకే హుక్కా పార్లర్లపై నిషేధం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి భావించారని శాసనసభలో ఆయన ప్రస్తావించారు.శాసనమండలిలోనూ మంత్రి శ్రీధర్‌బాబు హుక్కా కేంద్రాలనిషేధ బిల్లు, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల బిల్లును ప్రవేశపెట్టారు. యువతను అవకాశంగా తీసుకుని హుక్కా నిర్వాహకులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని మండలి సభ్యులను ఆయన కోరారు. ఈ బిల్లుపై సానుకూలంగా స్పందించిన సభ్యులు మద్దతు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ కు నో అపాయింట్ మెంట్..

### * పొత్తుల లెక్కలు తేలేదెన్నడు..?
### * బీజేపీ వ్యూహంలో చిక్కుకున్న చంద్రబాబు..



**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** ఎన్నికలు సమీపిస్తున్నాయి. పొత్తులపై ఆశలు. తేలని సీట్ల లెక్కలు.. చుక్కలు చూపిస్తున్న బీజేపీ నేతలు.. అంతు చిక్కని మోదీ, షా వ్యూహాలు.. కరకట్టలో తలలు పట్టుకుంటున్న చంద్రబాబు – పవన్.. ఇది స్థూలంగా ఏపీలో పొత్తుల కోసం ఆశగా ఢిల్లీ వైపు చూస్తున్న ఆ ఇద్దరి పరిస్థితి.. వైఎస్ జగన్ ను ఓడించాలనే కల.. నెరవేరే అవకాశం లేదు. చివరి వరకు దింపుడు కల్లెం ఆశలతో నిరీక్షణ.. ఇప్పుడు వీరిద్దరి అవసరం, బలహీనత లను బీజేపీ తమకు అనుకూలంగా మలచుకుంటోంది.. సీట్లు, అధికారం విషయంలో తేల్చితేనే అడుగు ముందుకని తేల్చి చెప్పింది. బీజేపీ అడిగిన సీట్లు ఇవ్వంటే సొంత పార్టీ నేతల్లోనే తిరుగుబాటు వస్తుందనేది చంద్రబాబు ఆందోళన..

దీంతో, బీజేపీ నేతలతో రాయబారానికి పవన్ కళ్యాణ్ సిద్ధమయ్యారు. నాలుగు రోజులుగా పవన్ రోజూ ఢిల్లీ వెళ్తున్నారనే ప్రచారం.. కానీ, అసలు ఇప్పటి వరకు పవన్ కు ఢిల్లీ అప్పాయింట్ మెంట్ దొరకలేదు. మరో రెండు రోజులు దక్కే అవకాశం లేదు..

రెండు పార్టీల ఆశావాహుల నుంచి ఇద్దరి పైన ఒత్తిడి పెరుగుతుంది. సీట్లు తేలే వరకు పొత్తు ఖాయం కాదు.. బీజేపీ కోరిన విధంగా ఇవ్వలేని పరిస్థితిలో చంద్రబాబు ఉన్నారు. 40 సీట్లకు తగ్గితే సహకరించమని పవన్ పై హరిరామ జోగయ్యతో సహా కాపు నేతలు అల్టిమేటం ఇస్తున్నారు.

అటు, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లారు. ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. టీడీపీ, జనసేన ఆశావాహుల్లో సహనం నశిస్తోంది. అసలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారా లేదా అనే డౌటానుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తాను ఎక్కడ నుంచి పోటీ చేస్తారో చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. బీజేపీతో పొత్తు లేకపోతే ఎలక్షన్ చేయలేమనే భయం. పొత్తుతో వెళ్తే బీజేపీ వ్యతిరేక వర్గాలు దూరం అవుతాయనేది మరో భయం. బీజేపీతో పొత్తు కాదంటే పవన్ ఏం చేస్తారో తెలియని మరో భయం. పవన్ బీజేపీ తోనే ఉంటానేంటే అసలు అడ్రస్ లేకుండా పోతామనేది మరో భయం. ఇన్ని భయాల మధ్య చంద్రబాబు ఎన్నికల్లో వైసీపీని ధీటుగా ఎదుర్కోగలరా అనేది తమ్ముళ్ల భయం..

ఇలాంటి చంద్రబాబుతో కలిసి ఎన్నికలకు వెళ్తే తమ భవిష్యత్ ఏంటనేది పవన్ మద్దతు దారుల భయం. ఇదే డైలమా మరి కొన్ని రోజులు కొనసాగితే సీట్లు ఇస్తామన్నా పోటీ చేయటానికి అభ్యర్థులు ముందుకు రాలేని పరిస్థితులు ఖాయం..

టీడీపీ, జనసేన మధ్య సీట్ల కోసమే నియోజక వర్గాల్లో యుద్ధాలు మొదలయ్యాయి. ఇక బీజేపీ తెర మీదకు వస్తే ఏం జరుగుతుందో. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లొ మరోసారి ఈ సాయంత్రం చంద్రబాబు, పవన్ కరకరట్ట మీద సమావేశం అవుతున్నారు. బీజేపీలో ఉచ్చులో చిక్కుకున్నామని లోలోపల మధన పడుతున్నారు. బయటకు నో చెప్పలేరు. బీజేపీ డిమాండ్లకు ఎస్ అనలేరు. పొత్తుల పేరుతో చంద్రబాబును బీజేపీ ఇలా ఉచ్చులో బంధించింది..